www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 7 ఏప్రిల్ 2023



ఆస్తి పన్నులో 5 శాతం రాయితీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ సంబంధించి 2023-24 ఆర్థిక సంవత్సరానికి ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితీ అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు నగర కమిషనర్ జె అరుణ గురువారం తెలిపారు. ఆస్తిపన్ను పై 5 శాతం రాయితీ అవకాశం ఈ నెలాఖరుకు ముగుస్తుందన్నారు. ఈ నెలాఖరులోగా ఆస్తి పన్ను చెల్లించి.. అసలుతో 5 శాతం రాయితీ పొందాలన్నారు. రాయితీ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పన్నులను నగరపాలక సంస్థ కార్యాలయంలోని పౌరసేవ కౌంటర్ వద్ద, సంబంధిత వార్డు సచివాలయాల్లోనూ చెల్లించవచ్చని తెలిపారు.

పథకాల లక్ష్యాలను వందశాతం సాధించాలి

- కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి ఆదేశం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లక్ష్యాలను నిర్దేశించిన కాల పరిమితిలోగా పూర్తి చేయడానికి కషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ తెలిపారు. గురువారం విజయవాడ ముఖ్య కార్యదర్శి కార్యాలయం నుంచి వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలలో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు చిత్తూరు నుంచి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్‌లు పాల్గొన్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ అంశాలలో భాగంగా... రీ సర్వే, జాతీయ రహదారులకు భూసేకరణ, వ్యవసాయం, ఉద్యానవనం మరియు అనుబంధ రంగాలు, ఉపాధి హామీ పనులు, గహనిర్మాణంలో భాగంగా..రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లేఅవుట్ల వారీగా మంజూరు చేసిన ఇళ్ల పట్టాలు, గహ నిర్మాణ ప్రగతి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివద్ధి, వేసవి కాలం దష్ట్యా తీసు కోవాల్సిన చర్యలు తదితరాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేలో భాగంగా మొదటి దశ పూర్తి చేసిన గ్రామాలలో మే 10 లోపు రీసర్వే రాళ్లను నాటే ప్రకియ ను పూర్తి చేసేందుకు తప్పనిసరిగా ఇందుకు కచ్చితమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా వెబ్ ల్యాండ్‌లో రీ సర్వే ఫూలింగ్ డేటాను, రాళ్లు నాటిన డేటా ను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. జాతీయ రహదారులకు భూసేకరణ పూర్తి చేసిన వాటికి 3జీ అవార్డ్స్ పాస్ చేసి, లబ్ధిదారులకు వేగవంతంగా పరిహారం పంపిణీ చేయాలన్నారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు వారీగా ఎంత భూసేకరణ చేయాలి, ఎంత సేకరించారు, మిగిలినది ఎంత, పరిహారం చెల్లింపు ఎంత చేశారు, ఇంకెంత చేయాల్సి ఉంది, అందుబాటులో ఉన్న నిధులు, ఇంకనూ అవసరమైన నిధులు ఎంతకావాలి తదితర అంశాలలో అధికారులతో సమీక్షించారు. వ్యవసాయం మరియు ఉద్యానవన రంగాలకు సంబంధించి ఈ క్రాప్ బుకింగ్, ఈకేవైసీలలో ప్రగతిని సమీక్షించారు. వేసవి కాలం దష్ట్యా గ్రామాలలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఇందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామాలు, మండలాలు, పంచాయతీలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వివిధ అంశాలపై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

రేపు ప్రాఫిట్ షూ షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రముఖ ప్రాఫిట్ షూ షాప్ ఈనెల 8వ తేది 104వ బ్రాంచ్ చిత్తూరు హైరోడ్డులో ప్రారంభించనున్నట్లు బ్రాంచ్ మేనేజర్ సుబ్రమణ్యం, హెడ్ ఆఫీస్ మేనేజర్ దుర్గారావు తెలిపారు. చిత్తూరు బ్రాంచ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం హైరోడ్డులోని తమ బ్రాంచ్ ఎదుట ఉచిత మెడికల్ క్యాంపును చిత్తూరు డిఎస్పీ శ్రీనివాసమూర్తి ప్రారంభిస్తారని అలాగే ఎనిమిదో తేది హైరోడ్డులో ఏర్పాటు చేసిన బ్రాంచ్‌ను చిత్తూరు ఎంఎల్ఏ శ్రీనివాసులు, నగర మేయర్ అముద ప్రారంభించనున్నట్లు తెలిపారు. అన్ని బ్రాండ్ల చప్పల్స్, షూస్‌పై 10 శాతం డిస్కౌంట్ అందిస్తున్నట్లు చెప్పారు. ఇతర దుకాణాల కంటే తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు చెప్పారు. ప్రముఖ బ్రాండ్ల కోసం తమ ప్రాఫిట్ షూ షాపును సందర్శించాలని కోరారు.

భగభగ మండే ఎండ...
జాగ్రత్తలే అండ



ప్రజాశక్తి-నగరి: వారం రోజులుగా ఎండలు నిప్పుల కుంపటిని తలపిస్తూ సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఉష్ణోగ్రత 40 డిగ్రీలు నమోదవుతున్నాయి. మే వస్తే ఎండలు ఎలా ఉంటాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అసాధారణ ఉష్ణోగ్రతతో వడదెబ్బ, వాంతులు, జ్వరాల బారిన పడే ప్రమాదం ఉంది. నగరి వందపడకల ఆసుపత్రిలో వడదెబ్బ బాధితులకు ప్రత్యేకవార్డును కేటాయించారు. ఉదయం 11 గంటలు దాటితే వీధులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లే వారు గొడుగు, టోపీ ధరిస్తున్నారు. కొబ్బరి బోండాలు, శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది. కర్బూజాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

వేసవిలో జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నగరి వందపడకల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్యులు బాలకష్ణ నాయక్ తెలిపారు. ఆసుపత్రిలో బాధితుల కోసం ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచామన్నారు. ఎండల నుంచి రక్షణ పొందడానికి ప్రధానంగా నీటిశాతం ఎక్కువగా ఉన్న పదార్థాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ క్రింది జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు అతినీలలోహిత కిరణాలు ప్రసరిస్తాయి. సాధ్యమైనంత వరకు ఈ సమయంలో ఎండలో తిరగకుండా ఉండాలి తప్పనిసరైతే మజ్జిగ, పెరుగుతో కూడిన భోజనం చేయడం శ్రేష్ఠం. కొబ్బరినీళ్లు, నిమ్మ, టమాటా రసం, కీరకాయ రసం తాగడం మంచిది. రోజుకు కనీసం ఐదు లీటర్ల నీటితో పాటు ఉప్పు కలిగిన పలుచటి మజ్జిగ రెండు గ్లాసులు తప్పనిసరిగా తీసుకోవాలి. గొడుగు, టోపి ధరించాలి, కళ్ళజోడు వాడాలి. వృద్ధులు, పిల్లలు ఈ సమయంలో తిరగడం మంచిది కాదు. సూర్యకిరణాల వేడి కారణంగా శరీరంలో నీరు, ఉప్పుశాతం బాగా తగ్గిపోతుంది. ఇది నీరసం, వడదెబ్బకు దారితీస్తుంది. నీటిశాతం ఎక్కువగా ఉండే బీరకాయ, పుచ్చకాయ వంటి పదార్థాలు తీసుకోవాలి. వదులుగా ఉండే దుస్తులు ధరించాలి. అవి పూర్తిగా చేతులు వరకు ఉండే విధంగా చూసుకోవాలి. విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్స్, పిండిపదార్థాల ఆహారం తీసుకోవాలి. ఉష్ణకారకాలైన పదార్థాలు నిరోధించాలి. గ్లూకోజ్, కర్బూజా, మజ్జిగ లాంటివి ఎక్కువగా తీసుకోవాలి. ప్రధానంగా శ్రామికులు, పిల్లలకు ఇవి తప్పనిసరి. పిల్లలు ఉదయం 8 లోపు, సాయంత్రం 5 పైన ఆటలు ఆడితే మంచిది. ఇలాంటి చిన్నపాటి సూచనలు పాటిస్తే భానుడి దెబ్బ నుంచి ఉపశమనం పొందవచ్చని డాక్టర్ బాలకష్ణ నాయక్ సూచించారు.



బాలకష్ణ నాయక్ నగరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్

విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఆరోగ్యంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని చిత్తూరు ఎంఎల్ఏ శ్రీనివాసులు అన్నారు. వరల్డ్ హెల్త్‌డే సందర్భంగా గురువారం స్థానిక వన్నియర్ బ్లాక్ స్కూల్ నందు అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చిత్తూరు ఎంఎల్ఏ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖల్లో మార్పు తీసుకురావడంతో పాటు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అపోలో హాస్పిటల్స్ విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

పదో తరగతి పరీక్షా కేంద్రం తనిఖీ



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరంలోని సంతపేట పీఎస్సీ నగరపాలక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను గురువారం నగర కమిషనర్ జె అరుణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఇన్విజిలేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకొని, నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఉమ్మడి చర్యలు



ట్రాఫిక్ నియంత్రణపై అడిషనల్ ఎస్పీ జగదీష్‌తో చర్చిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు నగరపాలక సంస్థ, పోలీసు శాఖ ఉమ్మడిగా చర్యలు తీసుకుంటున్నట్లు నగర కమిషనర్ జె అరుణ తెలిపారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, కొత్త సిగ్నల్ లైట్లు, జీబ్రా క్రాసింగ్‌ల ఏర్పాటు తదితర అంశాలపై కమిషనర్ గురువారం జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి, ఏఎస్పీ జగదీష్, చిత్తూరు డిఎస్పీ శ్రీనివాసమూర్తిలతో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ప్రధానంగా నగరంలోని రద్దీ ప్రాంతాలు, కూడళ్లు, ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ స్థిరీకరణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై చర్చించారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో కొత్తగా సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం, నిర్వహణ అంశాలపై మాట్లాడారు. రహదారులపై నిబంధనల ప్రకారం జీబ్రా క్రాసింగ్లు, సిగ్నలింగ్ ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే అంశాల పైన చర్చించారు. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకునే చర్యలకు నగరపాలక సంస్థ తరపున సహాయ, సహకారాలు అందిస్తామని కమిషనర్ తెలిపారు.

బోరు మోటర్ల కొనుగోలుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం



స్టాడింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న నగర కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం గురువారం నగరపాలక కార్యాలయంలో జరిగింది. నగర మేయర్ ఎస్. అముద, కమిషనర్ జె అరుణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, ఆర్.జీ శ్రీకాంత్, సి.శోభ, బి. పూర్ణచంద్ర రావు, ఎ.జి.సహదేవన్ పాల్గొన్నారు. సమావేశంలో పలు అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు. ప్రధానంగా వేసవి దష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా బోరు మోటర్ల కొనుగోలు, పైప్‌లైన్ లీకేజీల మరమ్మతులు చేయడానికి అవసరమైన మెటీరియల్ కొనుగోలు, ప్రధాన రహదారులపై ప్రవేశ తోరణాన్ని ఏర్పాటు చేయడానికి, నీరు తగ్గిన ప్రాంతాల్లో బోరుబావులను డ్రిల్ చేయడానికి అమత్-2.0 పథకం కింద మంజూరైన ప్రొవైడింగ్ సెవరేజ్ నెట్వర్క్, అగుమెంటేషన్ ఆఫ్ వాటర్ సప్లై స్కీం, ప్రొవైడింగ్ వాటర్ సప్లై టు వీకర్ సెక్షన్ ప్రాజెక్టులకు సంబంధించి డిపిఆర్ తయారు చేయడానికి కమిటీ ఆమోదముద్ర వేసింది. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మీ, ఎంహెచ్వో లోకేష్, ఏసీపీ రామకష్ణుడు, సీఎంఎం గోపి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధికి పెద్దపీట

డిప్యూటీ సీఎం నారాయణస్వామి


ప్రజాశక్తి-కార్వేటినగరం: సంక్షేమ పథకాలతో పేదల ఆర్థికాభివద్ధికి పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. మండల కేంద్రంలోని తూర్పు, రాజా, సంపతీ, గుండుగురుస్వామి, చిన్ననగర్ వీధుల్లో 5వ రోజు గురువారం సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీపీ లత, మండల కన్వీనర్ శేఖర్‌రాజు ఆధ్వర్యంలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలపై ఆరా తీశారు. అలాగే సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు వళ్లెమ్మ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి, కాళ్లు లేని కొడుకుతో జీవిస్తున్న మాకు జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్నా వడ్డీ, వైఎస్సార్ పింఛన్, వైఎస్సార్ చేయూత పథకాలతో రూ.3.22 లక్షలు అందించి ఆర్థిక భరోసా కల్పించిన వైసీపీ ప్రభుత్వానికి ఎప్పుడూ రుణపడి ఉంటామని ఆనందాన్ని వ్యక్తం చేసింది. దీంతో మంత్రి ఆమెను అభినందించారు. అదేవిధంగా తూర్పు వీధికి చెందిన శ్రీధర్ వర్మ మాట్లాడుతూ సంస్థానాధీశుల తర్వాత రాణి మహల్‌కు పూర్వ వైభవం కల్పించేది వైసీపీ ప్రభుత్వమేనని అన్నారు. అనంతరం కాసతోట వీధికి చెందిన మునిలక్ష్మి మాట్లాడుతూ 6 దశాబ్దాల కాలంగా పరిష్కరించని సమస్యను పరిష్కరించి, ఇంటి పట్టాలు ఇప్పించారు. అలాగే ఇండ్లపై వెళుతున్న విద్యుత్ తీగలను తొలగించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. రాక్షస మనస్తత్వం కలిగిన టీడీపీ నాయకులు వచ్చి చెప్పే మాయ మాటలను నమ్మకండని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ సుమతి, కోఆప్షన్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శివప్రకాష్ మొదలియార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

ఎన్నికల హామీలను అమలుచేస్తున్న సీఎం


రొంపిచెర్ల-ప్రజాశక్తి: ఎన్నికల హామీలను 98.44% అమలు చేసిన సీఎంను ఇంతవరకు చూడలేదని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన మూడవ విడత ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పీజీ పూర్తి అవగానే 1978 వ సంవత్సరంలో రాజకీయాల్లోకి వచ్చానని అప్పటినుంచి చూస్తూనే ఉన్నా ఇలాంటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ని చూడలేదని తెలియజేశారు. అప్పట్లో టిడిపి అధ్యక్షుడు మాజీ సీఎం చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత కనీసం 10% హామీలను కూడా అమలు చేయకుండా వెళ్లిపోయారని తెలిపారు. రాష్ట్రంలో కరోనాతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సంక్షేమ పథకాలను సీఎం అమలు చేశారు. సీఎంగా ఉన్న చంద్రబాబు కుప్పంకు కూడా ఏమీ చేయలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో చంద్రబాబు జిల్లాకు రాకుండా ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. రానున్న ఎన్నికలలో ఏపీకి రాకుండా చంద్రబాబును ప్రజలు తరిమి కొడతారని తెలిపారు. మండలంలో ప్రతి గ్రామానికి తారు రోడ్లు, సిసి రోడ్లు, తాగునీటి ట్యాంకులు, మురికినీటి కాలువ, పనులు చేశామని అన్నారు. అనంతరం రొంపిచర్లలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, సీఈఓ ప్రభాకర్ రెడ్డి, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జడ్పిటిసి రెడ్డేశ్వర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు దేవులపల్లి హరినాథ్ రెడ్డి, ఎంపీడీవో రాజేంద్ర పాల్గొన్నారు.



ఆసరా చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రెడ్‌క్రాస్ నూతన కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఇండియన్ రెడ్ క్రాస్ విస్తృత సమావేశం స్థానిక రెవిన్యూ భవన్‌లో గురువారం రెడ్‌క్రాస్ కార్యదర్శి రఘుపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ చిత్తూరు డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రెడ్‌క్రాస్ ఛైర్మన్‌గా నెక్ రమేష్, వైస్ ఛైర్మన్‌గా గోవర్ధన్‌బాబి, కోశాధికారిగా విజయం విద్యా సంస్థల అధినేత తేజోమూర్తిలను డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు తమపై నమ్మకం ఉంచి ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కోశాధికారిగా ఎన్నుకోవడంతో ఎంతో సంతోషంగా ఉందని నూతన కార్యవర్గం ప్రకటించింది. ఎంతో ఉన్నతాశయంతో ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్‌క్రాస్ ప్రతిష్టను పెంచేలా సేవలు అందిస్తామని తెలిపారు.



ఇండియన్ రెడ్‌క్రాస్ డైరెక్టర్లు

104 వాహనాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కుటుంబ డాక్టర్ విధానం ద్వారా తీసుకొచ్చిన 104 వాహన సేవలకు చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు గురువారం చిత్తూరు రూరల్ మండలం పెరుమాళ్ కండ్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను విస్తృతం చేస్తూ 104 వాహన సేవలను తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామాల్లోనే వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు అందించడం జరుగుతోందన్నారు. గ్రామీణవాసులు 104 సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జగన్ ప్రభుత్వాన్ని ఆదరించండి: ఎంఎల్ఏ శ్రీనివాసులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న జగన్ ప్రభుత్వాన్ని ఆదరించాలని చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు కోరారు. గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 34వ వార్డు (కన్నయ్య నాయుడు కాలనీ) న్యూ బాలాజీ కాలనీలోనీ మసీదులో ప్రార్థనలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, స్థానిక వైసీపీ నాయకులు, వార్డు సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లతో కలిసి వార్డులో ప్రతి ఇంటి గడప గడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందాయా, లేవా అని స్వయంగా ఎమ్మెల్యే అడిగి తెలుసుకునారు. డ్రైనేజీ, లైట్లు, కరెంట్ పోల్స్, రోడ్స్, లేవు అని స్థానికులు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత సచివాలయానికి వెళ్లి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. వార్డు యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ వైసీపీ నాయకులు ప్రేమ్, కో ఆప్షన్ మెంబర్ అను, ఆగ్రోస్ డైరెక్టర్ రమణ, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, చూడ ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి, మొదలియార్ స్టేట్ డైరెక్టర్ జ్ఞాన జగదీష్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాహుల్ రాజారెడ్డి, వైసీపీ కార్పొరేటర్లు పూర్ణ, చలమత్తు, కో ఆప్షన్ మెంబర్ కొల కిరణ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సచివాలయ అధికారులు, హౌసింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎలక్ట్రికల్ అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఏ శ్రీనివాసులు

తొలివిడతగా 50 మందికి ఆపరేషన్లు



ఆపరేషన్ చేయించుకున్న వారిని పరామర్శిస్తున్న మంత్రి రోజా

ప్రజాశక్తి-నగరి: కంటివైద్య చికిత్సను ఉచితంగా అందించడానికి మంత్రి ఆర్కే రోజా ఛారిటబుల్ ట్రస్టు, శంకరనేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేత్ర వైద్యశిబిరంలో గురువారం 50 మందికి ఆపరేషన్లు చేశారు. రూ.8.5 కోట్లతో శంకరనేత్రాలయ సిద్ధం చేసిన మొబైల్ ఐ సర్జికల్ యూనిట్‌తో మైక్రో స్మోపిక్ స్మాల్ ఇన్‌సిషన్ అనే నవీన పద్ధతిలో ఆపరేషన్లు చేశారు. ఆపరేషన్ చేయించుకున్నవారు తామున్న ప్రాంతంలోనే చికిత్స, ఆపరేషన్లు ఇక్కడే జరగడంతో తమకిది వెలకట్టలేని సాయం అంటూ ప్రశంసించారు. ఆపరేషన్ చేసుకున్నవారిని మంత్రి ఆర్కే రోజా పరామర్శించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజూ 250 మందికి కంటి పరీక్షలు చేసి, ఆపరేషన్లకు ఎంపిక చేసిన వారిలో 50 మందికి ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. శంకరనేత్రాలయ ప్రతినిధి అరుళ్‌కుమార్ మాట్లాడుతూ శిబిరంలో కంటి సంబంధిత 93 వ్యాధులకు పరీక్ష చేస్తున్నట్లు తెలిపారు. రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చయ్యే ఆపరేషన్‌ను ఉచితంగా చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని కంటి సంబంధిత సమస్యలున్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, ప్రత్యూష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుప్పం రెడ్డమ్మ సాహితీ అవార్డు నవలల పోటీలకు ఆహ్వానం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కుప్పం రెడ్డమ్మ సాహితీ అవార్డుకు తెలుగు నవలలను పోటీకి ఆహ్వానిస్తున్నట్లు కుప్పం రెడ్డమ్మ సాహిత్య ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ రామలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రచయితలు ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు రాష్ట్రేతరులు కూడా తమ తెలుగు నవలలను పోటీకి పంపవచ్చును. పోటీకి పంపే రచయితలు తమ తెలుగు నవలలు మూడు ప్రతులు పంపాలని పేర్కొన్నారు. ఎంపికైన నవలల్లో ప్రథమ బహుమతిగా రూ.30 వేలు, ద్వితీయ బహుమతి రూ.20 వేలు, తతీయ బహుమతి రూ. 10 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. బహుమతులు జూన్ 12 తేదీన చిత్తూరులో జరిగే బహుమతి ప్రధాన సభలో విజేతలకు ఘన సన్మానం చేసి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. రచయితలు తమ తెలుగు నవలలను ఈనెల 30వ తేదీ లోపు డాక్టర్ రామలక్ష్మి, రామలక్ష్మి నర్సింగ్ హోమ్, సుందరయ్య వీధి, చిత్తూరు-517001 చిరునామాకు చేరునట్లు పంపాలని కోరారు.

వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు రూరల్ మండలం చెరువు ముందర ఊరు గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ అడ్డగుట్ట వీరాంజనేయ స్వామి దేవాలయంలో పౌర్ణమి, హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మురగయ్య మాట్లాడుతూ ప్రతి మాసం ఈ దేవస్థానంలో పౌర్ణమి పూజలు వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు. హనుమాన్ జయంతి, పౌర్ణమి సందర్భంగా గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పరిసర గ్రామ ప్రజలు, తమిళనాడు, కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారని ఆయన తెలిపారు.

ఘనంగా పులివర్తి వినీల్ జన్మదిన వేడుకలు



అన్నదానం చేస్తున్న తెలుగుదేశం నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ జన్మదినం సందర్భంగా చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని పోలీస్ ఛారిటీ వాల్ వద్ద పత్తిపాటి దిలీప్ చౌదరి అధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అభిమాన నేత తనయుడి జన్మదినం సందర్భంగా అన్నదానం చేయడం సంతప్తి కరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు యువరాజులు నాయుడు, ఈశ్వర్, దుర్గ చౌదరి, ప్రభ తేజ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరపాలక కార్యాలయంలో ఉద్యోగులు సమయపాలన పాటించాలని నగర కమిషనర్ జె అరుణ ఆదేశించారు. గురువారం ఉదయం కమిషనర్ నగరపాలక కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలోని కంప్యూటర్ విభాగంలో ఉద్యోగుల హాజరును పరిశీలించారు. కొత్త ఆర్థిక సంవత్సరం నేపథ్యంలో ఈఆర్పీ లాగిన్లు, అకౌంట్స్ విభాగానికి సంబంధించిన పనులపై ఆరా తీశారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండరాదని, అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

బాధ్యతల స్వీకరణ



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా పని చేస్తున్న బసిరెడ్డి పదోన్నతిపై జేటీసీగా వెళ్లడంతో ఆయన స్థానంలో విజయవాడ ట్రాన్స్‌పోర్టు కమిషన్ కార్యాలయంలో పని చేస్తున్న నిరంజన్‌రెడ్డి చిత్తూరు ట్రాన్‌పోర్టు కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు డిటిసి బాధ్యతలను నిరంజన్‌రెడ్డి గురువారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సులు తప్పని సరిగా పొందాలన్నారు. అలాగే ఆన్‌లైన్ విధానంలో ట్రాన్స్‌పోర్టు కార్యాలయం సేవలు పారదర్శకంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఎల్ఎల్ఆర్ డ్రైవింగ్ లైసెన్సులు పొందేవారు నేరుగా కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. రవాణాశాఖ నిబంధనలు పాటించాలని, నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

అమ్మవారి ఆలయ గోపురంపై పుష్పాభిషేకం



ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని ఒంటిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ ప్రసన్న రాళ్ల గంగమాంబ అమ్మవారి జాతరలో భాగంగా గురువారం రథోత్సవంను ఘనంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా ఆలయ గోపురంపైన కర్ణాటక రాష్ట్రం, తనిమడుగు గ్రామానికి చెందిన నాయకులు మహదేవ తన సొంత ఖర్చుతో హెలికాప్టర్ నుంచి పుష్పాభిషేకాన్ని చేయించారు. అనంతరం మహదేవ మాట్లాడుతూ గతేడాది నుంచి ఈ విధంగా పుష్పాభిషేకం చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రత్యేక రాళ్ల గంగమాంబ జాతరను ఘనంగా నిర్వహించేందుకు తన వంతుగా కషి చేస్తానన్నారు. ఎప్పటికీ ఆ రాళ్ల గంగమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

రావణేశ్వర వాహనంపై కరకంఠేశ్వరుడు



ప్రజాశక్తి-నగరి: పట్టణ పరిధిలోని కామాక్షీ సమేత కరకంఠేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న పంగుణోత్తర కళ్యాణోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం కామాక్షి సమేత కరకంఠేశ్వర స్వామిని రావణేశ్వర వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేక అర్చనలు నిర్వహించారు. ప్రత్యేక అలంకారంలో ఊరేగింపుగా వచ్చిన స్వామికి భక్తులు కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి దర్శించుకున్నారు. నూతన రావణేశ్వర వాహనాన్ని కస్తూరి క్రిష్ణారెడ్డి విరాళంగా అందించారు. తొలిసారిగా ఆ వాహనంపై స్వామివారు విహరించారు. ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సేవలకు శ్రీకష్ణ దేవరాయ బలిజ సేవా సంఘం వారు ఉభయదారులుగా వ్యవహరించారు. అనంతరం ధ్వజావరోహణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగింపుకు చేరుకున్నాయి.

కోదండరామస్వామి రథోత్సవ వేడుకలు



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: స్థానికంగా వెలిసిన శ్రీ కోదండరామస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం రథోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మొదట సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామిని సర్వాంగ సుందరంగా రంగు రంగుల పూలు, ఆభరణాలతో అలంకరించి, మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయం నుంచి తీసుకొనివచ్చి పూల అలంకారంతో వున్న రథంపై ఆసీనులై నారు. అంతకు మునుపే అర్చకులు తిప్పాచార్యులు, శ్రీనా, మధు, కళ్యాణ్ బందంతో వాస్తు పూజ, బలిహరణ, శాంతి పూజలను నిర్వహించి భక్తులు రామనామ స్మరణలతో రథాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ముందుకు లాగారు. రథాన్ని లాగుతుండగా భక్తులు మిరియాలు, బొరుగులు, ఉప్పు రథంపై చల్లి కర్పూర నీరాజనాలతో కొబ్బరికాయలను కొట్టి జై శ్రీరామ్ అంటూ పలికారు. ఈ కార్యక్రమంలో మొగసాల కుటుంబీకులు కష్ణమూర్తి, రెడ్డెప్ప, రెడ్డెమ్మ వారి కుటుంబీకులు, బైరెడ్డి కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌గా రఫీక్ అహ్మద్



ప్రజాశక్తి-కార్వేటినగరం: నూతన తహశీల్దార్‌గా రఫీక్ అహ్మద్ గురువారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఆయన గతంలో అన్నమయ్య జిల్లా రాయచోటి తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్వేటినగరం వచ్చినట్లు పేర్కొన్నారు. కార్వేటినగరం ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా వెదురుకుప్పం మండల తహశీల్దార్ పుల్లారెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా రఫీక్ అహ్మద్ మాట్లాడుతూ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యలతో పాటు రైతులకు, విద్యార్థులకు కావాల్సిన ధృవపత్రాలను తక్షణమే మంజూరు చేయాలని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన తప్పనిసరన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను సిబ్బంది ఘనంగా సన్మానించారు.

పేదల పాలిట వరం 'ఫ్యామిలీ డాక్టర్'

ప్రజాశక్తి-బంగారు పాళ్యం: ఫ్యామిలీ డాక్టర్ కార్య క్రమం పేదల పాలిట వరం లాంటిదని ఎంపీపీ అమరావతి అన్నారు. గురువారం మండలంలోని బోడబండ్ల సచివాలయంలో నూతనంగా ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని తుంబ కుప్పం ప్రాథమిక వైద్యులు లోహిత్ చంగల్ రాయులు



ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రవేశపెట్టారని, గ్రామీణ ప్రాంత ప్రజలు ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేసుకోలేని వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దీన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఫిరోజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన



ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లతబాలాజీ పిలుపునిచ్చారు. గురువారం అన్నూరు సచివాలయం వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ వాహనాన్ని ఎంపీపీ లతబాలాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేస్తూ గ్రామ స్థాయిలో వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కడప నత్తం గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మండలానికి నూతనంగా మంజూరైన 104 వాహనాన్ని వైద్యులు విజయచంద్ర, శాలిని అధ్యక్షతన ఎంపీపీ రెడ్డప్ప చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి వాహన సేవలు ప్రారంభించారు. అనంతరం బీపీ, షుగర్ ఉన్న వారిని గుర్తించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో తీర్థం వైద్యాధికారి అరుణ్ కుమార్, ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, స్థానిక సర్పంచ్ నాగరత్నమ్మ, ఆశలు పాల్గొన్నారు.

శాంతిపురం: మండల పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ సేవలను గురువారం జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారిదొడ్డి గ్రామపంచాయతీ సచివాలయం కేంద్రం వద్ద 104 వాహనాన్ని ప్రారంభించి స్వయంగా వాహనాన్ని నడిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఇంతవరకు ఇలాంటి కార్యక్రమాన్ని ఏ ముఖ్యమంత్రి నిర్వహించలేదన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారిదొడ్డి సర్పంచ్ బి రేణుక సుబ్రహ్మణ్యం, కోనేరు కుప్పం సర్పంచ్ జె జ్యోతి పాల్గొన్నారు.



'బిజెపికి రాహుల్ గాంధీ అంటే భయం'



ప్రజాశక్తి-కుప్పం: ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీపై అనర్హత వేటును నిరసిస్తూ కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షులు జంగా గౌతం మాట్లాడుతూ బిజెపి ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలు పాటించకుండా కేవలం ప్రతిపక్ష నేతలపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్యానికి చేటు అన్నారు. లలిత్ మోడీ, నీరవ్ మోడీ రూ. వేల కోట్లు అప్పులు చేసి విదేశాలకి పారిపోయారు, అలాంటి వారిని శిక్షించకుండా కళ్ళు మూసుకున్న బిజెపిని ప్రశ్నించిన రాహుల్ గాంధీని వేధించడం హేయమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఉండకూడదనుకునే నేటి పాలకుల తీరు హేయమని, బిజెపి రాహుల్ గాంధీని నిలువరించాలని చూడటం వారి భయాన్ని తెలుపుతుందన్నారు. పార్లమెంట్ లో రాహుల్ గాంధీ ప్రశ్నలకు జవాబు చెప్పలేక బిజెపి ఆయన్ను ఇబ్బందికి గురిచేస్తున్నారన్నారు. రాహుల్ పై మొన్న అరెస్ట్ వారెంటు జారీ చేయగా, నిన్న పార్లమెంట్ నుండి అనర్హత వేటు వేయటం బిజెపి నైతిక పతనాన్ని సూచిస్తుందన్నారు. రాహుల్ గాంధీని ఎన్నిరకాలుగా ఇబ్బందులకు గురిచేసినా ఆయన ప్రజల పక్షాన తన పోరాటాన్ని కొనసాగిస్తారని తెలిపారు. బిసిసి అధ్యక్షుడు బి.ఆర్ సురేష్ బాబు, వెంకటరమణ బాబు, మురుగేష్, డీకే చంద్రశేఖర్, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు సత్కారం



ప్రజాశక్తి -గూడూరు: గూడూరు పట్టణం లోని కోనేటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీ రామ నవమి, వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు శ్రీ శివలలిత భరత నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో నత్య, నాటక ప్రదర్శనలు జరిగాయి. బుధవారం రాత్రి దేవస్థానం ఆవరణలో జరిగిన సాంస్కతిక కార్యక్రమాలలో 'సీత రామ చరితం శ్రీ సీత రామ చరితం' అంటూ చిన్నారులు చేసిన నత్య నాటక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. నత్య గురువు పిండి మల్లిక నేతత్వంలో చిన్నారులు నత్య ప్రదర్శనలు ఇచ్చారు. చిన్నారులు చేసిన నత్య,నాటక ప్రదర్శనలను గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు స్వయంగా తిలకించి చిన్నారులకు శిక్షణ ఇస్తున్న మల్లికను అభినందించారు. ఆలయ అభివద్ధికి కషి చేస్తున్న చైర్మన్ తాళ్లూరి శ్రీనివాసులును, సభ్యులను, ఇట నవీన్ ను అభినందించి చిన్నారులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. చిన్నారులు తొలిరోజు నిర్వహించిన ప్రదర్శనలను తిలకించిన శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ శిద్దారెడ్డి ఇంద్రసేనమ్మ శ్రీ శివలలిత భరత నాట్య కళాక్షేత్రంకు ప్రోత్సాహక మొత్తాన్ని ప్రకటించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వరప్రసాదరావు, యోగా గురువు కట్టా మురళీ కష్ణ చేతుల మీదుగా ప్రోత్సాహక మొత్తాన్ని నత్య గురువు పిండి మల్లిక, వెంకయ్యకు అందించారు.

పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలి : డాక్టర్ శంకర్రావు



ప్రజాశక్తి - రేణిగుంట: రైల్వే కార్మికులను భారతీయ జనతా పార్టీ మోసం చేస్తుందని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శంకర్రావు మండిపడ్డారు. గురువారం సిఆర్ఎస్ మెయిన్ గేటు ముందు మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శంకర్రావు పాల్గొన్నారు. డాక్టర్ శంకర్రావు అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ కు చేరుకొని సిఆర్ఎస్ చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ దేవ సహాయంతో సిఆర్ఎస్ లోని సమస్యలపై చర్చించారు. అక్కడినుండి సిఆర్ఎస్ మజ్దూర్ యూనియన్ ఆఫీస్ కి చేరుకున్న డాక్టర్ శంకర్రావును మజ్దూర్ యూనియన్ నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించి సత్కరించారు. మజ్దూర్ యూనియన్ కార్యాలయం ముందు మొక్కలను నాటారు. అక్కడి నుండి సిఆర్ఎస్ మెయిన్ గేటు వద్దకు చేరుకొని బహిరంగ సభలో కార్మికులను ఉద్దేశించి డాక్టర్ శంకర్రావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపైన మండిపడ్డారు. రైల్వే కార్మికులకు బిజెపి గవర్నమెంట్ తీవ్ర అన్యాయం చేస్తుందని, అన్ని కేటగిరీలను ప్రైవేటుపరం చేయడం వలన కార్మికులకు పని భారాన్ని పెంచేస్తోందన్నారు. ముఖ్యంగా రైల్వే కార్మికుడికి ఇచ్చే పెన్షన్ ను కూడా ఇవ్వడం లేదని ఈ పెన్షన్ వల్ల ప్రతి కార్మికుడికి సామాజిక బాధ్యత అనేది ఉంటుందన్నారు. అందువలన కేంద్ర ప్రభుత్వాన్ని ఒకటే డిమాండ్ చేస్తున్న న్యూ పెన్షన్ స్కీమును ఎత్తివేసి పాత పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలని, అలా చేయని పక్షంలో రైల్వే కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రతి కార్మికుడికి మజ్దూర్ యూనియన్ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రాజు, సి ఆర్ ఎస్ బ్రాంచ్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, చైర్మన్ బాబు, ట్రెజరర్ కె ఎం వి ప్రసాద్ పాల్గొన్నారు.

ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘన స్వాగతం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం రాత్రి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా వారికి ఘన స్వాగతం లభించింది .జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి, జేసి డి కె బాలాజీ , చిత్తూరు ఎస్. పి . రిశాంత్ రెడ్డి, తిరుపతి అడిషనల్ ఎస్. పి . కులశేఖర్, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి వై .వీర్రాజు , ఐదవ ఎడియం కోర్టు న్యాయమూర్తి సరిత , ఆర్డీఓ శ్రీకాళహస్తి రామారావు, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, కోర్టు ప్రోటోకాల్ ధనంజయ నాయుడు, తిరుపతి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దినకర్ , సెక్రటరీ హరినాథ్ వైస్ ప్రెసిడెంట్ మురళీమోహన్ , ఇసి మెంబర్ పద్మజ, అసోసియేషన్ పి. ఆర్. ఓ . వెంకటరత్నం, తహసీల్దార్ శివ ప్రసాద్, తదితరులు వున్నారు. అనంతరం ఏ పి సి జే తిరుమల బయలు దేరి వెళ్లారు. గురువారం రాత్రి బస చేసి శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని మధ్యాహ్నం 2.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయము నుండి హైదరాబాదు తిరుగు ప్రయాణం కానున్నారు.

ఘనంగా పార్వేటి ఉత్సవం

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని కీలపట్ల కోనేటిరాయ స్వామి ఆలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో పార్వేటి ఉత్సవం నిర్వహించారు . కోనేటిరాయ స్వామి విల్లును ధరించి బాణాలను చేత బట్టి వేట కోసం ఆలయం నుంచి బయ లుదేరి పార్వేటి మండపానికి చేరుకు న్నారు. అనంతరం పార్వేటి మండపం వద్ద పార్వేటని నిర్వహించి స్వామివారికి మంగళ హారతులిచ్చి, ప్రసాదాలను పంచారు. ఈ కార్యక్రమంలో కీలపట్ల గ్రామస్థులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-పూతలపట్టు: మండలంలో విడుదల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించి గురువారం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు... చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం మండల కేంద్రంలోని ఎగువ పాలకురు గ్రామానికి చెందిన కాపురం ముందు ఎం నాగరాజు(35), ఇతనికి ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. ఇతను కూలి పనులతో జీవనం చేసుకుంటూ ఉండంగా నిన్న సాయంత్రం కూలి పనుల నుంచి వచ్చి ఇంటికి వచ్చిన తర్వాత ఇంట్లో ఉన్నటువంటి విడుదలను కొట్టే మందును తాగేసి ఇంట్లో నురగ వచ్చి పడిపోయి ఉండగా వాళ్ళ తల్లిదండ్రులు చూసి పూర్తిగా విచారించి అతనితో విచారించిన తర్వాత అతన్ని అక్కడి నుంచి పూతలపట్టు ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకొని వస్తే అక్కడ నుంచి చికిత్స నిమిత్తం హాస్పిటల్ తీసుకెళ్లి అక్కడ నుంచి వైద్యుల సలహా మేరకు తిరుపతి రుయా హాస్పిటల్ ఈరోజు తెల్లవారుజామున 3 సమయంలో చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించడం జరిగింది. అలాగే కుటుంబ సమస్యలు ఉన్నట్లు తెలుస్తోంది.

ఘనంగా షాదీమహల్ ద్వారబంధన మహోత్సవం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : తిరుపతి- నగిరి రోడ్డు ఎన్జీవో కాలనీ ఎదురుగా అక్షరాల 1 కోటి 85 లక్షలతో నూతనంగా షాదీ మహల్ ద్వారా భద్ర మహోత్సవం భాగములో రాష్ట్ర పర్యాటక సాంస్కతిక వ్యవహారాల, యువజన సర్వీసుల క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా గురువారం ఉదయం ప్రార్థనలు చేసి ప్రారంభించారు మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ. అల్లా ఆశీర్వాదంతో షాది మహల్ భవనం త్వరగా పూర్తిచేసి పుత్తూరు పట్టణ. చుట్టుపక్కల మైనారిటీ సోదరులకు ప్రార్ధన చేసుకునేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు మహీం భాష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ డి.జయప్రకాష్ పాల్గొన్నారు.

పది పరీక్షల తనిఖీ



ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సదుం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాస్తున్న ప్రతి గదిలోకి వెళ్లి ఆయన పరీక్షలు ఏ విధంగా రాస్తున్నారని పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపర్‌వైజర్, డిపార్ట్‌మెంట్ అధికారితో మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు హాజరుల్లా పాల్గొన్నారు.


ఫోటో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

నేడు 'జగనన్న నువ్వే మా భవిష్యత్తు'



ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలో నేటి నుంచి ప్రారంభం కానున్న జగనన్న నువ్వే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ జిల్లా పరిషత్ సభ్యులు ఎస్ శ్రీనివాసులు, ఎంపీపీ కె వసుంధర కోదండ రెడ్డిలు పిలుపునిచ్చారు. మండల సచివాలయ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు గహ సారథులు, కన్వీనర్లను ఉద్దేశించి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న నువ్వే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నేటి నుంచి 25 వరకు 14 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి, వైస్ ఎంపీపీ టీవీ పట్టాభి, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ కష్ణమూర్తి, మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా డీఎస్ హరిబాబు



ప్రజాశక్తి- రేణిగుంట: మండల ప్రజా పరిషత్ అధికారిగా డిఎస్ హరిబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జెడ్పిపి సీఈవో ప్రభాకర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీవో గా కొనసాగుతున్న వెంకటరత్నమ్మను బాధ్యతలు నుండి తప్పుకుని ఈఓపిఆర్డిగా కొనసాగుతారు. ఎంపీడీవో గా కొనసాగిన హయాంలో రేణిగుంట మండల అభివద్ధికి డి ఎస్ హరిబాబు విశేషంగా కషి చేశారు. హరిబాబు సేవలను గుర్తించిన జిల్లా అధికారుల ఎంపీడీవో గా కొనసాగాలని ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధికారుల ఉత్తర్వుల మేరకు గురువారం నుండి డిఎస్ హరిబాబు ఎంపీడీవో గా కొనసాగుతారు. ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన డిఎస్ హరిబాబును ఎంపీపీ కలపాటి హరి ప్రసాద్ రెడ్డి, రేణిగుంట పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, రేణిగుంట సర్పంచ్ నగేషం, విప్పమానుపట్టడు సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి, అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేద్కర్ స్టార్ కష్ణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ జనార్ధన్, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు, పాస్టర్ రెవరెండ్ సతీష్, రాజకీయ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు.

త్వరలో స్ఫూర్తి ప్రదాతల విగ్రహాల ఆవిష్కరణ



ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతం సమీపంలో నూతనంగా త్వరలో ఏర్పాటు చేయనున్న స్ఫూర్తి ప్రదాతల విగ్రహాలైన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, మదర్ థెరిసా విగ్రహాలను గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహనీయులు గురించి తెలుసుకొని వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. తమ సొంత నిధులతో ఈ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైసిపి సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి, బీసీ సంఘం నాయకుడు భాస్కర్ గౌడ్ , గోవిందు శంకరయ్య , రాజేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు నాణ్యతగా చేయాలి




ప్రజాశక్తి-పాలసముద్రం: మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో చేస్తున్న పనులు నాణ్యతగా చేయాలని ఎంపీడీవో శ్రీనివాసన్ తెలిపారు. గురువారం నరసింహపురం పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న సప్లై ఛానల్‌ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో చేస్తున్న పనులు నాణ్యతగా చేయాలని సూచించారు. కూలీలకు సక్రమంగా వేతనాలు రావాలంటే తప్పకుండా రెండు పూట్ల పనులు చేస్తున్న కూలీల ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో కూలీలు సకాలంలో వచ్చి వారికి నిర్ణయించిన ప్రకారం పనులు చేసి పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న చోట తప్పకుండా నీడ, తాగునీటి సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ పై ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బాల, మండల విస్తరణ అధికారి రమేష్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

8న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడి రాక

ప్రజాశక్తి-వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజకవర్గ కేంద్రంలో 8వ తేదీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు జంగా గౌతమ్, చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ బాబు హాజరవుతున్నట్లు పిసిసి సభ్యులు పోటుగారి భాస్కర్ గురువారం పాత్రికేయులకు తెలిపారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు. భవిష్యత్ కార్యాచరణ వారి వారి అభిప్రాయాలను తెలియజేసి సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

కారుణ్య నియామక పత్రాల అందజేత



ప్రజాశక్తి-రొంపిచెర్ల: ఉద్యోగం చేస్తూ అనారోగ్యంతో మతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం కారుణ్య నియామక ఉద్యోగ పత్రాలను జెడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి బాధితులకు గురువారం అందజేశారు. రొంపిచెర్లకు చెందిన ఉపాధ్యాయుడు సదరుద్దీన్ 5 నెలల క్రితం అనారోగ్యంతో మతి చెందారు. దీంతో మృతుని భార్య తస్లీమ్‌కు టైపిస్ట్‌గా ఉద్యోగం కల్పిస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డి ఈశ్వర్ రెడ్డి, రొంపిచెర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇబ్రహీం ఖాన్ పాల్గొన్నారు.

జగనన్నది సువర్ణపాలన : ఎంపిపి

ప్రజాశక్తి-రేణిగుంట : రాష్ట్ర ము ఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సువర్ణ పాలన అందిస్తున్నా డని వైకాపా మండల ఇంచార్జ్, ఎంపీపీ కలపాటి హరిప్రసాద్ రెడ్డి ఉద్ఘాటించారు. గురువారం పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయము నందు 'నువ్వే మా నమ్మకం జగన్' కార్యక్రమం లో భాగంగా సచివాలయ కన్వీనర్లు, గహసారథులు, వాలం టీర్లు, వార్డు మెంబర్లతో సచివాలయ కన్వీనర్ రేణిగుంట మండల ఇన్చార్జి గంగారి రమేష్ ఆధ్వర్యంలో ముఖాముఖి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ పీ కలపాటి హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడి లేనివిధంగా జగనన్న సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. కరోనా కష్టకాలంలో వాలంటీర్ల సేవలను మర్చిపోలేమన్నారు. గడపగడపకు వెళ్లి జగనన్న పాలన సంక్షేమ పథకాల లబ్ధి అడిగి తెలుసుకుని వారింటికి జగనన్న నువ్వే మా నమ్మకం స్టిక్కర్ అంటించాల్సిందిగా సచివాలయ కన్వీనర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషం, తిరుపతి జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ రసూల్, వైకాపా సీనియర్ నాయకులు దూల దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలికల పాఠశాల కమ్మనపల్లి నందు 2023-24వ సంవత్సరంకుగాను ఐదో తరగతి ప్రవేశానికి మరియు ఏడో తరగతిలో మిగిలి ఉన్న ఎస్సీ వన్, ఎస్టీ వన్ పోస్టులు భర్తీ కొరకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఈఆర్ శోభ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు 5వ తరగతి ప్రవేశానికి మరియు ఆరో తరగతి చదువుతున్న విద్యార్థులు ఏడో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 24వ తేదీ లోపు https//aprs.apcfss.in వెబ్సైట్ నందు అప్లై చేసుకోవచ్చని ఏపీఆర్ఈఐ సెకరెటరీ ఆయన ఆర్ నరసింహారావు ఉత్తరుడు ప్రకారం 253 నందు జిల్లా ప్రధాన కేంద్రంలో ప్రవేశపరీత్యా నిర్వహించడం జరుగును అని తెలియజేశారు. పూర్తి వివరాలకు వెబ్సైట్ నందు సంప్రదించగలరు.